జర్నలిస్టుల సేవలకు అభినందనలు

విశాలాంధ్ర - కే.కోటపాడు : జర్నలిస్టులు సమాజంలో జరిగే సంఘటనలు వెలుగులోకి తీసుకు రావడమే కాకుండా జర్నలిస్టులు ఐక్యంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని స్థానిక ఎంపీ డీవో పట్నాయక్ అన్నారు. చోడవరం ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి నేమాల సతీష్ ఆధ్వర్యంలో జరిగిన ఏపీయూడబ్ల్యూజే 67వ ఆవిర్భావ దినో త్సవం సందర్భంగాఎంపీడీవో మాట్లాడారు. మండల అభి వృద్ధి కార్యాలయం ఆవరణలో మొక్కల నాటే కార్యక్రమంలో అధికారులు జర్నలిస్టులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓ పిఆర్డి ప్రసాద్ మండల ఇంజనీర్ బాలాజీ అప్పారావు మండల రిపోర్టర్స్ బాలగంగాధర్, వెంకటరావు, సత్యనారాయణ, దాడి నరసింగరావు, వి.పరమేష్ పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఎస్ఎంసి ఎన్నికలు

విశాలాంధ్ర - యస్.రాయవరం : మండలంలో పాఠశాల యాజమాన్యం కమిటీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. మండలంలోని 66 పాఠశాలకు 64 చోట్ల ఎన్నికలు నిర్వహించారు. దార్లపూడి జడ్పీ పాఠశాల, భీమవరం ప్రాథ మికోన్నత పాఠశాలలో కోరం లేక ఎన్నిక వాయిదా చేసినట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. 49 పాఠశాలల్లో ఏకగ్రీవంగా ఎన్నిక అవ్వగా 15 చోట్ల ఎన్నికలు నిర్వహించారు. జరిగిన ఎన్నికల్లో టిడిపి మద్దతుదారులు 99 శాతం గెలుపొందారు. గెలిచిన వారిని పలువురు అభినందించారు.

ఏపీడబ్ల్యూజే ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర -పెదబయలు : ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ 67 వ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా ఏపీ డబ్ల్యూజే, రాష్ట్ర జిల్లా యూనియన్ నాయకుల ఆదేశాల మేరకు శనివారం పెదబయలు మండల పాత్రికేయుల సంఘం ఆధ్వర్యంలో సీతగుంట పంచాయతీ మునిడిపుట్టు ఎంపీపీ పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరిగింది అలాగే విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం స్థానిక పిహెచ్ సి లో రోగులకు పాలు,రొట్టెల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక వైస్ ఎంపీపీ కొర్ర రాజు బాబు, ఎంపీటీసీ కిమంకరి బొంజు బాబు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందుగా పాత్రికేయులకు శుభాకాంక్షలు తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూ పాత్రికేయులు అంటే ప్రజలకు ప్రభుత్వానికి వారిదిగా ఉండి జీతం లేని శ్రామికులుగా పేదల కష్టసుఖాలను ప్రభుత్వానికి తెలియజేస్తూ వారి యొక్క కష్టాలను తీర్చే వారదులుగా ఉన్నారని, పాత్రికేయులపై జరుగుతున్న దాడులను ప్రతి ఒక్కరూ స్పందించవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు ఇటువంటి పాత్రికేయుల ఆవిర్భావ దినోత్సవానికి తమను ముఖ్యఅతిథిగా పిలవడం గౌరవకారంగా ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో పాత్రికేయులు ,చిట్టిబాబు,అశోక్ కుమార్, విశ్వనాధం, వాసు, పూర్ణయ్య, శ్రీను ఆనంద్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ కమిటీ ఎన్నికలు పూర్తి

విశాలాంధ్ర - బుచ్చయ్యపేట : మండలంలో పెదపూడి గ్రామపంచాయతీ శివారు గ్రామాలలో శనివారం జరిగిన స్కూల్ కమిటీ ఎన్నికల్లో తెలుగుదేశం జనసేన కూటమి పార్టీ నాలుగు పాఠశాలలో కూటమి బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించారు చిన్నయ్యపాలెం గ్రామానికి స్కూల్ చైర్మన్ గా సారిపల్లి చిరంజీవి ఎస్ఎల్ నగరం స్కూల్ కమిటీ చైర్మన్గా కిల్లాడ రమణ పంగిడి స్కూల్ కమిటీ చైర్మన్గా రుత్తల అనిత రాజుపాలెం స్కూల్ కమిటీ చైర్మన్గా నేమాల శ్రీను స్కూల్ కమిటీ చైర్మన్ పదవులను కైవసం చేసుకుంది పెదపూడి స్కూల్ చైర్మన్ ఎన్నికను ప్రధాన ఉపాధ్యాయులు అనివార్య కారణాల చేత వాయిదా వేశారని దీనితో పంచాయతీ లో ఐదు గ్రామాలలో నాలుగు స్కూల్లో కూటమి అభ్యర్డులు విజయం సాధించడం జరిగిందని మాజీ జడ్పిటిసి గోకివాడ కోటేశ్వరరావు తెలిపారు కార్యక్రమం లో పలువురు కూటమి కార్యకర్తలు గెలుపొందిన అభ్యర్థులకు అభినందనలు తెలిపారు.

వైద్య విద్యార్థిని అత్యాచారం నిందితులను వెంటనే ఉరి తీయాలి : ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : వెస్ట్ బెంగాల్ రాజధాని కోల్ కత్తా పీజీ వైద్య విద్యార్థిని అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కేంద్రంలో గల నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద మానవహారం నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి.బాబ్జి, జి.ఫణీంద్ర కుమార్ మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ కోలకత్తా నగరంలో ఉన్న ఆర్.జి కార్ వైద్య కళాశాలలో ఈనెల 9న రాత్రి డ్యూటీలో ఉన్న ట్రైని డాక్టర్ విద్యార్థినిపై లైంగికంగా దాడి చేసి అత్యాచారం చేసి మేడ ఎముకులను విరిచి శరీరంపై విచక్షణారహితంగా దాడి చేసి కొట్టి చంపాలని ఆవేదం వ్యక్తం చేశారు. చంపిన నిందితులు ఒకరా..? ఇద్దరా..? లేక పదిమంది అనే విషయాలు ప్రభుత్వం గానీ, అధికారులు గానీ బయట పెట్టకపోవడం అనేక అనుమానాలకు తావి స్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.నిందితులను కాపాడే ప్రయత్నాల్లో భాగంగానే ప్రభుత్వం, అధికారులు తీరు ఉందని అన్నారు. అదే విధంగా నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తరుణంలో భేటీ బచావో-బేటి పడావో అనే నినాదం పెద్ద ఎత్తున ప్రచారం చేశారు. కానీ దేశవ్యాప్తంగా 78 సంవత్సరాల స్వతంత్ర వేడుకలు జరుపుకుంటున్న తరుణంలో రోజు రోజుకి దేశంలో మహిళల పైన దాడులు విపరీతంగా పెరుగుతున్న నిందితుల పైన ఎటువంటి చర్యలకు తీసుకోవడం లేదన్నారు. కేంద్ర మహిళా కమిషన్ కూడా కేవలం ఆదేశాలకు మాత్రమే పరిమితం అవుతున్నారు. కోల్‌కత్త ఘటనపై వెంటనే సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టి,ఆర్ జి కార్ ప్రిన్సిపాల్ పైన కూడా క్రిమినల్ కేసు నమోదు చేసి,వైద్య విద్యార్థులకు ప్రత్యేక రక్షణ చట్టాలను తీసుకురావాలి. రాష్ట్ర ప్రభుత్వాలు వారి భద్రతను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి . వైద్య విద్యార్థినిపై అత్యాచారం చేసి చంపిన చోటా కొంతమంది రౌడీ ముకలు ఆధారాలను మాయం చేయాలని చూసే సందర్భంలో అక్కడ స్థానిక హాస్పిటల్ విద్యార్థులు వైద్య విద్యార్థినికి న్యాయం చేయాలని నిరసన తెలియజేస్తుంటే వారిపైన రౌడీలు మూకుముడిగా దాడులు చేసి వందల మంది ట్రైనీ డాక్టర్లపై దాడులకు పాల్పడ్డారు ఆ సమయంలో అక్కడే ఉన్న పోలీసులు వారిని వదిలేసి పారిపోవడమేంటి అని అఖిల భారత విద్యార్థి సమాఖ్యగా ప్రశ్నిస్తున్నాం. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు రక్షణ కల్పించాలని ఏఐఎస్ఎఫ్‌గా డిమాండ్ చేస్తున్నాం లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమి స్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు జగదీష్, చందు, కోటి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో వసూళ్ల ముఠాపై చర్యలు తీసుకోవాలి : అఖిలపక్ష పార్టీలు డిమాండ్

విశాలాంధ్ర - అనకాపల్లి : ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రిలో రోగుల వద్ద నుంచి డబ్బులు వసూలు చేస్తున్న ముఠాపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఐ, సిపిఎం, ప్రజా రాజకీయ వేదిక, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆసుపత్రిసూపరిండెంట్ శ్రీనివాసరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లా వైద్యాలయంలో ప్రసూతి వార్డులో డెలివరీ చేయించుకునేందుకు వచ్చిన మహిళల దగ్గర నుండి పదివేల రూపాయలను డిమాండ్ చేసి నిర్దాక్షణంగా వసూలు చేస్తున్నారని అలాంటి వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరారు. అంతేకాకుండా మెడిసిన్ మిగిలిన వైద్య పరికరాలను బయట నుండి కొనుక్కొని రండి చెబుతున్నారని ఆసుపత్రిలో ఆ పరికరాలు ఎందుకు లేవని ప్రశ్నించారు. స్పందించిన సూపరిండెంట్ వసూళ్లకు పాల్పడుతున్న వారిని గుర్తించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు మీరు తగిన సూచనలు సలహాలు చేస్తే వాటిని కచ్చితంగా పాటిస్తామని మంగళవారం జరిగేటటువంటి సమావేశానికి మీరు హాజరై మీ తాలూకా సలహాలు సూచనలు ఇవ్వాలని కోరారు.అనంతరం వార్డులో పర్యటించి వైద్య అవసరాలు నిమిత్తం వచ్చినటువంటి వారిని ఎవరికి ఎటువంటి డబ్బులు చెల్లించవద్దని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజా రాజకీయ వేదిక కన్వీనర్ కనిశెట్టి సురేష్ బాబు, భారత కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (సిపిఐ) నాయకులు యెన్నేటి నారాయణ భద్రం, కోరుబిల్లి శంకర్రావు, భారత కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా మార్కిస్ట్ ప్రతినిధులు ట్రాలయ్య బాబు, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ ప్రతినిధి శేఖర్ మంత్రి సాయి వెంకట లక్ష్మణ్ విభిన్న ప్రతిభావంతుని సంక్షేమ సంఘం పాత్రుపల్లి వీరు యాదవ్, కాండ్రేగుల శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

వైద్యులకు ప్రభుత్వమే రక్షణ కల్పించాలని ధర్నా

విశాలాంధ్ర - నర్సీపట్నం : వైద్యులకు ప్రభుత్వం తక్షణమే రక్షణ కల్పించాలి అని అనకాపల్లి జిల్లా నర్సీపట్నం ప్రైవేట్ హాస్పిటల్స్ వైద్యులు, సిబ్బంది శనివారం ఇండి యన్ మెడికల్ అసోసియేషన్ భవనంలో నల్ల బ్యాడ్జి లు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. కలకత్తా ఆర్.కె.జి. వైద్య కళాశాల లో వైద్య విద్యార్థినిని అత్యాచారం చేసి, చంపేసిన ఘటనను ఖండిస్తూ, వైద్యులు పై దాడులు, హత్యాచారాలు అరికట్టాలని డిమాండ్ చేస్తూ పట్టణంలో భారీ ర్యాలీ, జంక్షన్ లో మానవహారం ఏర్పడి నినాదాలు చేశారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి సూర్యనారాయణకు వినతి పత్రం అందజేశారు. ఐఎంఏ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ మారుతి కృష్ణ మాట్లాడుతూ పని ప్రదేశాల్లో మహిళా వైద్యులు, సిబ్బంది కి ప్రభుత్వమే పూర్తి రక్షణ కల్పించాలి అన్నారు. వైద్య కళాశాల లో వైద్య విద్యార్థిని పై హత్యాచారాన్ని అన్ని మహిళా, ప్రజా సంఘాలు ఖండించాలని, బాధ్యులు ఎంతటి వారైనా చట్ట పరంగా కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కేసులో దాడికి పాల్పడిన వారిని బహిరంగా కఠినంగా శిక్షించి, మహిళలపై ఇటువంటి దాడులు పునరావృతం కాకుండా ప్రభుత్వమే తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. హత్యాచారంలో ప్రాణాలు కోల్పోయిన వైద్య విద్యార్థిని కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం డాక్టర్లు నలిని ప్రసాద్, మద్దు ఇందిరాదేవిలు మాట్లాడుతూ ఇలాంటి సంఘటన లు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అన్ని వర్గాల నుంచి వైద్య విద్యార్థిని మృతికి మద్దతుగా రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డాక్టర్లు మద్దు వెంకటరమణ,లక్ష్మీకాంత్ , నూకరాజు, నాగేశ్వరరావు, అయ్యప్ప, మహేష్, గౌతమీ, వందన, ప్రైవేట్ ఆస్పత్రుల సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

గొలుగొండ పీహెచ్సీని తనిఖీ చేసిన జిల్లా టాస్క్ ఫోర్సు కమిటీ

విశాలాంధ్ర - గొలుగొండ : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళా సిసి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణ తీరు పై జిల్లా టాస్ఫోర్స్ కమిటీ సభ్యులు శనివారం మండల కేంద్రమైన గొలుగొండ ఆరోగ్య ప్రాథమిక కేంద్రంలో తనిఖీలు నిర్వహించారు టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యులు డాక్టర్ లు సి డిపిఓ జగదీష్ జిల్లా పబ్లిక్ హెల్త్ నర్స్ నాగమణి పాల్గొన్నారు వైద్య ఆరోగ్య కేంద్రంలో జరిగే వైద్య ఆరోగ్య సేవలో గర్భిణీలకు బాలింతలకు చిన్నారులకు అందిస్తున్న వ్యాధి నిరోధక టీకాలు ఎం సి హెచ్ కార్డులు ఆన్లైన్ విధానం కిషోర్ బాలికలకు అందిస్తున్న సేవలకు సంబంధించిన వివిధ రికార్డులను కమిటీ సభ్యులు పరిశీలించారు అదేవిధంగా గర్భిణీలకు వ్యక్తపరీక్షలు కిషోర్ బాలికలకు హెచ్ఐవి పరీక్షలు చేయించడంపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శ్యామ్ కుమార్ సిహెచ్ఓ ప్రసాదు ఎస్సి సత్యవతి హెల్త్ అసిస్టెంట్లు ఏఎన్ఎంలో ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పాఠశాల యాజమాన్య కమిటీలు

విశాలాంధ్ర - మాకవరపాలెం : మండలం లో 53 పాఠశాలలో శనివారం విద్యా కమిటీ ఎన్నికలు నిర్వహించారు. మాకవరపాలెం జడ్పీ హై స్కూల్ కి సంబంధించి టిడిపి నాయకులు మాజీ జడ్పీటీసీ రుత్తల శేషుకుమార్,ఉపసర్పంచ్ లాలం రాము కోసూరు శ్రీను ఆధ్వర్యంలో జరిగిన తెలుగుదేశం పార్టీ బలపరిచిన రుత్తల.రాము చైర్మన్‌గా కోసూరు సత్యవతి వైస్ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఘనంగా ఏపీయూడబ్ల్యూజే 67వ వార్షికోత్సవం

విశాలాంధ్ర - నక్కపల్లి : పాయకరావుపేట నియోజకవర్గం లో పనిచేస్తున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులకు అండగా ఉంటామని రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ, టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏం. అప్పలరాజు, బిజెపి మండల శాఖ అధ్యక్షులు కోసూరు శ్రీనివాస రావులు సంయుక్తంగా అన్నారు. ఏపీయూ డబ్ల్యూజే 67 వార్షికోత్సవ సందర్భంగా పాయకరావుపేట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు పలు కార్యక్రమాలు నిర్వహించారు. యూనియన్ జెండాను గౌరవాధ్యక్షులు సత్యనారాయణ ఎగురవేశారు. అనంతరం సీఐ అంబటి విజయకుమార్ వీసం రామకృష్ణ చేతుల మీదుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. వివిధ పోటీలు లో విజేతలుగా నిలిచిన కేజీబీవీ పాఠశాల విద్యార్థులకు వారి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఏపీడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి కోరాడ చంద్ర ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో భాగంగా 30 సంవత్సరాలుగా పనిచేస్తున్న పాత్రికేయులకు వారు చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ పాత్రికేయులు పాయకరావుపేట నియోజకవర్గం అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని వారికి అన్ని విధాలుగా ఆదుకునేందుకు ముందు ఉంటామని వారు అన్నారు. సమాజ సేవకులు నవర నూకరాజు శర్మను పాత్రికేయులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన టౌన్ అధ్యక్షులు కోసూరు నాని బాబు, ప్రెస్ క్లబ్ నాయకులు దాసరి శ్రీనివాస్ కుమార్, కుందూరు రానా, సేనాపతి లోవ రాజు, గెట్టం వెంకటరమణ, వెలగాలోవరాజు, ముద్దా రాజు, విష్ణు, హాయ్ సత్యనారాయణ తోపాటు పలువురు పాత్రికేయులు ఉన్నారు.

కలకత్తా డాక్టర్ అత్యాచారంపై తీవ్ర నిరసన : వైద్య సేవలు నిలిపివేత

విశాలాంధ్ర - కే.కోటపాడు : పశ్చిమబెంగాల్ రాష్ట్రంలోని కలకత్తాలో వైద్యురాలిపై జరిగిన హత్యాచారం దోషులను వెంటనే కఠినంగా శిక్షించాలని, బాధితురాలికి న్యాయం చేకూర్చాలని వైద్యులు తీవ్ర నిరసనను తెలియజేశారు. మండలంలోని లంకవానిపాలెం, చౌడువాడ, దేవరపల్లి మండలం వేచలం పిహెచ్సితో పాటు స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు చెందిన అన్ని రకాల వైద్య సిబ్బంది ఈ ఆందోళనలో పాల్గొన్నారు. స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నుండి మూడు రోడ్ల సెంటర్ వరకు వైద్య సిబ్బందికి రక్షణ కల్పించాలని కోరుతూ ర్యాలీ మరియు మానవహారం నిర్వహించారు. వైద్య సిబ్బందికి రక్షణ కల్పించకపోతే వైద్య సహాయం చేయడం జరగదని డాక్టర్ నందకిషోర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ కుసుమ, నిర్మల, శైలజ, సురేష్ కుమార్, సాయికిరణ్ , పూజ ఇతర వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మూడు గ్రావెల్ లారీలు సీజ్

విశాలాంధ్ర - పరవాడ : ఎటువంటి అనుమతులు లేకుండా గ్రావెల్ తరలిస్తున్న 3 లారీలను మైనింగ్ అధికారులు సోమవారం సీజ్ చేశారు. దీనికి సంబంధించి మైన్స్ రాయల్టీ ఇన్ స్పెక్టర్ స్వాతి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అనుమతి బిల్లులు లేకుండా రెండు క్వారీ లారీలు కొండ గ్రావెల్ తీసుకొచ్చి పెదముషిడివాడలో అన్‌లోడ్ చేస్తున్నారన్న సమాచారం మేరకు వీఆర్వో పృధ్వి వాటిని అడ్డుకున్నారు. ఆ లారీలను తనిఖీ చేయగా డ్రైవర్ల వద్ద ఎటువంటి అనుమతి పత్రాలు లేవు. దీంతో మైన్స్ అధికారులకు సమాచారం అందించి లారీలను పోలీస్ స్టేషన్ కు తరలించారు. అలాగే పరవాడలో బిల్లులు లేకుండా గ్రావెల్ తో వెళ్తున్న బెంజ్ లారీని మైన్స్ ఆర్ ఐ స్వాతి పట్టుకున్నారు. ఈ బెంజ్ లారీ తో పాటు రెండు క్వారీ లారీలను సీజ్ చేసి పరవాడ పోలీసులకు అప్పగించారు. దీనిపై దర్యాప్తు చేసి చర్యలు తీసుకుంటామని స్వాతి తెలిపారు.

బిఐఎస్ మార్క్ హెల్మెట్లు మాత్రమే వినియోగించాలి

జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి జి.మనోహర్

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : జిల్లాలో ద్విచక్ర వాహనాలను వినియోగించే వాహనదారులు బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ కలిగిన హెల్మెట్లను మాత్రమే వినియోగించాలని జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి జి.మనోహర్ ఒక ప్రకటనలో తెలిపారు. బిఐఎస్ (బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్) మార్కు కలిగిన హెల్మెట్లు చట్టబద్ధమైనవి, సురక్షిత మైనవిగా వాహనదారులు పరిగణించాలని ఆయన కోరారు. బిఐఎస్ స్టాండర్డ్స్ లేని హెల్మెట్లను విక్రయించే దుకాణాలపై కేసులు నమోదు చేస్తామన్నారు. అదేవిధంగా హెల్మెట్లు ధరించకుండా వాహనాలు నడిపే వారిని గుర్తించి హెల్మెట్ వినియోగం పై అవగాహన కల్పించడంతోపాటు, జరిమానాలను విధిస్తామన్నారు. వాహనదారులలో రహదారి భద్రత నియమాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ద్విచక్ర వాహనాలను నడిపే ప్రతి ఒక్కరు బిఐఎస్ స్టాండర్డ్ కలిగిన హెల్మెట్లు మాత్రమే వినియోగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

వైద్యులకు, వైద్య సిబ్బందికి రక్షణ కల్పించాలి

విశాలంధ్ర - అచ్యుతాపురం : వైద్య సేవలు అందిస్తున్న వైద్యులకు, వైద్య సిబ్బందికి తగిన రక్షణ కల్పించాలని వైద్యులు డిమాండ్ చేశారు. పీజీ వైద్య విద్యార్థిని డాక్టర్ మౌనిత దేవనాథ్ మీద బెంగాల్లో జరిగిన అత్యాచారం, హత్య ఘటనపై దేశవ్యాప్తంగా వైద్య సేవలను నిలిపేయాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఇచ్చిన పిలుపుమేరకు శనివారం అచ్యుతాపురం వైద్యాధికారి డాక్టర్ శ్రావ్య ఆధ్వర్యంలో మానవహారంగా ఏర్పడి మీ కోసం మేము మా కోసం ఎవరు అంటూ నినాదాలు చేశారు. అలాగె హరిపాలెంలో వైద్యాధికారి వసంత కుమార్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఘటనకు బాధ్యులైన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలన్నరు. ఇటు వంటి చర్యలు జరగకుండా కేంద్ర ప్రభుత్వం వైద్య సేవలు అందిస్తున్న మహిళలకు ప్రత్యేకమైనటువంటి రక్షణ సదుపాయం ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హరిపాలెం వైద్యాధికారి వసంత కుమార్, భీమిలి వైద్యాధికారి వెంకటేష్, వాడచీపురుపల్లి డాక్టర్ క్రాంతి, నర్సులు , ఆరోగ్య విస్తరణాధికారి శ్రీనివాస్, ఆరోగ్య పర్యవేక్షకులు సునీత, ఉమ మహేష్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బుచ్చయ్యపేట : భారతదేశంలో కలకత్తా లాంటి మహానగరంలో ఒక ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య విద్యార్థినిని అతి దారుణంగా మానభంగం చేసి హత్య చేసిన దుండగుడిని కఠినంగా శిక్షించాలని ఆమెకు న్యాయం జరగాలని బుచ్చయ్యపేట మండలంలోని తురకలపూడి రాజాం బుచ్చయ్యపేట వడ్డాది పిహెచ్సి పరిధిలోని డాక్టర్లంతా శనివారం బుచ్చయ్యపేట మండల కేంద్రం వద్ద నుండి ఆటో స్టాండ్ వరకు ర్యాలీ చేసి మానవహారాలు చేపట్టారు ఈ సందర్భంగా తురకలపూడి పిహెచ్సి డాక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ ఆడ పిల్లల పట్ల తల్లిదండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు సమాజంలోని జరుగుతున్న అకృత్యాలు పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు కార్యక్రమంలో వడ్డాది వైద్యాధికారి డాక్టర్ మౌనిక ఎం పి హెచ్ ఓ బుచ్చయ్యపేట వైద్యాధికారి జే రమేష్ హెల్త్ సుపరిండెంట్ త్రిమూర్తులు పలు శాఖల వైద్యాధికారులు ఎంపీహెచ్ఎస్ మరియు ఏఎన్ఎమ్స్ భారీ సంఖ్యలో పాల్గొని మండుటెండను సైతం లెక్కచేయకుండా మానవహారం చేపట్టి నిరసన వ్యక్తం చేశారు.

ఘనంగా జర్నలిస్ట్ సంఘం (ఏ.పి.యు.డబ్ల్యూ.జె.) ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - చోడవరం : అనకాపల్లి జిల్లా చోడవరం జర్నలిస్ట్ సంఘం (ఏ.పి.యూ.డబ్ల్యూ.జె) అధ్యక్షుడు డి.వెంకట ముత్యాలు నాయుడు (డి.వి.ఎం. నాయుడు) ఆధ్వర్యంలో సంఘం 67వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం చోడవరంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వేంకటేశ్వర ఆలయ ఆవరణలో పేదలకు అన్నదానం చేశారు. పలు సామాజిక కార్యక్రమాలు చేపట్టిన సంఘం అధ్యక్షుడు డి.వి.ఎం. నాయుడు మాట్లాడుతూ జర్నలిస్టుల ఐక్యత, అభివృద్ధికి అన్ని చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు అందరూ పాల్గొని తమ ఐక్యతను చాటి చెప్పారు.

ట్రైనీ డాక్టర్ హత్యాచారం సంఘటన నిరసిస్తూ ర్యాలీ

విశాలాంధ్ర - మాకవరపాలెం : కలకత్తాలో పీజీ రెండవ సంవత్సరం చదువుతున్న మెడికల్ విద్యార్థినిహత్య కారణంగా, ఈ రోజు విశాఖపట్నం జిల్లా మాకవరపాలెం బూరుగు పాలెం వైద్య సిబ్బంది అందరూ కలిసి నిరసన తెలియజేస్తూ ర్యాలీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీ కార్యక్రమంలో డా.శ్రీవిద్య, డా.సీతారామ లక్ష్మి, డా.డాక్టర్ చరిష్మా మేడం డా.సాయి చరణ్, .ఎస్.అనురాధ కే సరస్వతి, ఎం.మెర్సీ ఫ్లోరెన్స్, జే.నూకల తల్లి, డిచిన్నబాబు వైద్య సిబ్బంది అందరూ పాల్గొని ర్యాలీ నిర్వహించారు.

ప్రశాంతంగా స్కూల్ మేనేజ్ మెంట్ కమిటీ ఎన్నికలు

విశాలాంధ్ర - పాయకరావుపేట : పాయకరావుపేట మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. మండలంలో మొత్తం 57 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా ఒక్క ఎస్. నర్సాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్నిక జరగలేదు. మిగిలిన పాఠశాలల అన్నింటిలో దాదాపు కమిటీ సభ్యులను, చైర్మన్, వైస్ చైర్మన్ లను ఏకగ్రీవంగానే ఎన్నుకున్నారు. మండలంలోని గుంటపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చైర్మన్ గా నాగం సీతారామయ్య, వైస్ చైర్మన్‌గా కొరిమి సునీత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరిని జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గెడ్డం బుజ్జి, గెడ్డం కన్నబాబు, పల్లి దుర్గారావు, సుంకర సూరిబాబు, కక్కల శ్రీను తదితరులు అభినందించారు. అలాగే పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చైర్మన్ గా మారెళ్ళ వినోద్ కుమార్, వైస్ చైర్మన్ గా ఏనుగుపల్లి మణి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరిని తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు పెదిరెడ్డి శ్రీను, గుల్ల నాగరాజు, లెక్కల గోవింద నాయుడు, మారెళ్ళ దుర్గాప్రసాద్ తదితరులు అభినందించారు. అలాగే పట్టణంలోని ఇందిరా కాలనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చైర్మన్ గా గారా కుమారి, వైస్ చైర్మన్ గా రాజాల బుజ్జి ఎన్నికయ్యారు. వీరిని పల్లా విలియం కెరీ, తాటిపాక లోవరాజు, ఇంజరపు సూరిబాబు, బోడపాటి శ్రీను, కువల కుమార్, సలికే రమణ, ఐ.ఎన్. మూర్తి, ఎమ్మిలి దుర్గ ప్రసాద్, కుంచె ప్రసాద్, పెదపాటి నూకరాజు అభినందించారు. అలాగే పట్టణంలోని బృందావనం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జరిగిన స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికల్లో చైర్మన్ గా గొర్రెల ప్రసాద్, వైస్ చైర్మన్ గా సుంకర లావణ్య ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరిని పాండురంగ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ యాళ్ల వరహాల బాబు, గొల్లపల్లి నాగు, రాజాన ఆది, దేవు వినోద్, పిన్నింటి సూరిబాబు, బండారు రత్నాకర్ అభినందించారు.

సంక్షేమ ,అభివృద్ధితోనే పారదర్శక పాలన : బుద్ధ నాగ జగదీశ్వర్‌రావు

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సంక్షేమానికి, అభివృద్ధికి, సమప్రాధాన్యతను ఇస్తూ, ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా పారదర్శక పాలనతో ముందుకు వెళుతుందని, అదే సమయంలో ఓటమి చెందిన వైసిపి విచ్చన్న మార్గంగా, విధ్వంస మార్గంగా, ప్రభుత్వం ఇమేజ్ ని దెబ్బతీస్తూ, పెట్టుబడులు రాకుండా అడ్డంకులు సృష్టిస్తున్నారని మాజీ శాసనమండలి సభ్యులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు వైసీపీ పార్టీపై జగన్ రెడ్డి పై విరుచుకుపడ్డారు. జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని అరాచక పాలన ఆర్థిక విధ్వంసాన్ని, అవినీతి పాలన అంతం అందించాలని ఓటర్లు కసితో వైసీపీని ఓడించినప్పటికీ జగన్ రెడ్డిలో మార్పు రాలేదని, తనకు 40 శాతం ఓట్లు వచ్చాయని అహంకారంతో ఉన్నారని, వాస్తవానికి సంక్షేమ లబ్ధిదారులను బెదిరించడం వల్ల, వైసిపి రాకపోతే ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ఆగిపోతాయని భయంతో ఓట్లు వేశారని, ఓటమిపై వైసిపి ఈనాటికి సమీక్ష చేసుకోకపోవడం, జగన్ రెడ్డిలో ఉన్న పెత్తందార వ్యవస్థ బయటపడిందని, నాగ జగదీష్ అన్నారు. రాష్ట్రంలో నాడు నేడు వైసిపి వల్ల నష్టపోతున్నదని, రాష్ట్ర%శీ%లో ఎనిమిది హత్యలు జరిగాయని దాన్లో ఆరు మంది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలని ఇద్దరు వైసిపి సానుభూతిపరులని ఒకడు రౌడీ షీటర్, ఇటువంటి వారిని జగన్ రెడ్డి వెనకేసుకొస్తున్నారని నాగ జగదీష్ మండిపడ్డారు. నాడు పదవులు అడ్డం పెట్టుకొని తెలుగుదేశం పార్టీ నాయకులు పైన కార్యకర్తల పైన అమానుషంగా అక్రమ కేసులు బనాయించి జైలుకు తరలించి మానసికంగా వారి కుటుంబాలను శోభకు గురిచేసి, నేడు కేసులు విచారణకు రావడంతో బెంబేలెత్తిపోయి రాష్ట్రం విడిచి, దేశం వదిలి పోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారని, ఎట్టి పరిస్థితుల్లో తెలుగుదేశం పార్టీ మంగళగిరి కేంద్ర కార్యాలయం పై దాడి చేసిన వారికి శిక్షించ తీరాలని రాష్ట్ర డిజిపి కి, నాగ జగదీష్ విజ్ఞప్తి చేశారు.

విశాలాంధ్ర
విలేకరులు కావలెను
సెల్: 9291900805, 9573386199.

ఘనంగా ఏపీయుడబ్ల్యూజే ఆవిర్భావ వేడుకలు

విశాలాంధ్ర - అచ్యుతాపురం : మండల కేంద్రమైన అచ్యుతాపురంలో ఏపీయుడబ్ల్యూజే ఆవిర్భావ వేడుకలు జర్నలిస్టులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక కేజీబీవీ పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు. ఏపీయుడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు బెజవాడ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిలా పనిచేస్తున్న జర్నలిస్టులకు స్వేచ్ఛ కల్పించాలన్నారు.

సమాజాన్ని చైతన్యవంతం చేయ డంలో జర్నలిస్టులు ముఖ్య పాత్ర పోషిస్తున్నారన్నారు. జర్నలిస్టులపై దాడులు చేస్తున్న వారిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు అప్పలనాయుడు, నరేష్, నాయుడు, భాను, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

వైద్యులకు ప్రభుత్వమే రక్షణ కల్పించాలి : వైద్య విద్యార్థినిపై అత్యాచారాన్ని ఖండిస్తూ నిరసన

విశాలాంధ్ర - చోడవరం : వైద్యులకు ప్రభుత్వం తక్షణమే రక్షణ కల్పించాలి అని అనకాపల్లి జిల్లా చోడవరం సామాజిక ఆరోగ్య కేంద్రం (కమ్యూనిటీ హెల్త్ సెంటర్, సి.హెచ్.సి), గవరవరం పి.హెచ్.సి. వైద్యులు, సిబ్బంది శనివారం ఆందోళనకు దిగారు. కలకత్తా ఆర్.కె.జి. వైద్య కళాశాల లో వైద్య విద్యార్థినిని అత్యాచారం చేసి, చంపేసిన ఘటనను ఖండిస్తూ, వైద్యులు పై దాడులు, హత్యాచారాలు అరికట్టాలని డిమాండ్ చేస్తూ పట్టణంలో భారీ ర్యాలీ, కొత్తూరు జంక్షన్ లో మానవహారం ఏర్పడి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సి.హెచ్.సి. సూపర్నెంట్, వైద్యులు ఎల్.వినయ్ కుమార్ మాట్లాడుతూ పని ప్రదేశాల్లో మహిళా వైద్యులు, సిబ్బంది కి ప్రభుత్వమే పూర్తి రక్షణ కల్పించాలి అన్నారు. వైద్య కళాశాల లో వైద్య విద్యార్థిని పై హత్యాచారాన్ని అన్ని మహిళా, ప్రజా సంఘాలు ఖండించాలని, బాధ్యులు ఎంతటి వారైనా చట్ట పరంగా కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కేసులో దాడికి పాల్పడిన వారిని బహిరంగా కఠినంగా శిక్షించి, మహిళలపై ఇటువంటి దాడులు

పునరావృతం కాకుండా ప్రభుత్వమే తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. హత్యాచారంలో ప్రాణాలు కోల్పోయిన వైద్య విద్యార్థిని కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చోడవరం సి.హెచ్.సి. వైద్యులు మల్లిఖార్జున, హిమబిందు, దినేష్, రేష్మ, శ్రీనివాస్, గవరవరం పి.హెచ్.సి (ప్రాథమిక ఆరోగ్య కేంద్రం) వైద్యులు ప్రదీప్, భారతి, సత్యదీపిక, సబ్ యూనిట్ అధికారి ఎం.వెంకటరమణ, ఎం.పి.హెచ్.ఈ.ఓ. రవి కుమార్, హెల్త్ ఎడ్యుకేటర్ సింహాచలం, ఏ.ఎన్ ఎం.లు, ఆశ కార్యకర్తలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కొవ్వొత్తులతో నిరసన తెలిపిన ఐ.ఎం.ఏ. వైద్య బృందం లి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐ.ఎం.ఏ) అనకాపల్లి జిల్లా కార్యదర్శి డాక్టర్ బండారు సత్యనారాయణ ఆధ్వర్యంలో చోడవరం వైద్యుల సంఘం కొవ్వొత్తులతో నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు బండారు మాట్లాడుతూ వైద్య విద్యార్థిని హత్యాచారం అతి హేయమైన చర్యగా ప్రతీ ఒక్కరూ ఖండించాల్సినదే అన్నారు. ప్రజలకు ఆరోగ్య సేవలు అందించేందుకు నిరంతరం శ్రమిస్తూ, అల్ప ఆయుష్షు తో జీవిస్తున్న వైద్యులపై దాడులకు తెగబడటం దుర్మార్గమైన, ఉన్మాద చర్య గా అనునయిస్తూ ప్రభుత్వం చట్టాలను కఠినతరం చేసి, తక్షణమే శిక్షలు ఖరారు చేయాలని, దీని వలన ఇటువంటి దాడులు పునరావృతం కాకుండా ఆపగలుగుతారని తెలిపారు. వైద్య విద్యార్థిని హత్యాచారం కేసులో నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చోడవరం వైద్యులు రేపాక బంగారు కృష్ణ, దేవరపల్లి రవి, జ్యోతిర్మయి, ఎస్.రాందేవ్, చిరికి దినేష్, దంత వైద్యులు సతీష్, పూసర్ల సంకీర్తి, తదితరులు పాల్గొన్నారు.

టాటా ఏస్ ట్రక్కుని ఢీకొన్న గుర్తు తెలియని బొగ్గు లారీ

- ఒకరు మృతి, ఇద్దరికీ గాయాలు

విశాలాంధ్ర - పరవాడ : గుర్తు తెలియని బొగ్గు లారీ టాటా ఏస్ ట్రక్కును ఢీ కొట్టిన ఘటనలో ఓ యువకుడు మృతి చెందగా ఇద్దరికి గాయాలయ్యాయి. ఈ దుర్ఘటన పరవాడ మండలం స్వయంభూవరం దుర్గమాంబ ఆలయ సమీపంలో శుక్రవారం రాత్రి 11 గంటల సమయంలో చోటు చేసు కుంది. రాత్రి వేళ కావడంతో బొగ్గు లారీ పరారైంది.

దీనికి సంబంధించి పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పెదగంట్యాడ మండలం పిట్టవానిపాలెం గ్రామానికి చెందిన కర్రి జనార్ధన్ రెడ్డి, దాసరి పేట గ్రామానికి చెందిన ధర్మాల ఎల్లాజీ రెడ్డి, దారి అనిల్ కుమార్ అనే ముగ్గురు టాటా ఏస్ ట్రక్కులో పరవాడలోని ఓ కళ్యాణ మండపానికి డెకరేషన్ సామాన్లు తీసుకు వెళ్లారు. సామగ్రి అన్లోడ్ చేసిన అనంతరం తిరిగి గ్రామానికి వెళుతున్న క్రమంలో సరిగ్గా స్వయం భువరం దుర్గమాంబ ఆలయం వద్దకు వెళ్లేసరికి ఎదురుగా వస్తున్న బొగ్గు లారీ ఢీ కొట్టి పరారయింది. ఈ ఘటనలో టాటా ఏసీ ట్రక్ లో ఉన్న ధర్మాల ఎల్లాజీ రెడ్డి (16) మృతి చెందగా, అనిల్ కుమార్, డ్రైవర్ జనార్ధన్ రెడ్డి గాయపడ్డారు. గాయపడ్డవారు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కాగా మృతుల బంధువులు, సమీప గ్రామాల ప్రజలు రోడ్డుపై బైఠాయించారు. బొగ్గు లారీల రాకపోకలు అడ్డుకొని నిరసన తెలిపారు. ఈ ఘటనపై పరవాడ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రశాంతంగా స్కూల్ కమిటీ ఎన్నికలు

విశాలాంధ్ర - అనకాపల్లి : జీవీఎంసీ జోన్- 84 వార్డు, కొత్తూరు నర్సింగరావుపేట గ్రామంలో మండల ప్రాథమిక పరిషత్ పాఠశాలలో, పాఠశాల హెచ్.ఎం, ప్రభుత్వ ఉద్యోగుల అధ్యక్షతన, విద్యార్థిలు తల్లిదండ్రుల, గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ కసిరెడ్డి సత్యనారాయణ, చేబోలు దుర్గాప్రసాద్, వారి పర్యవేక్షణలో విద్యా కమిటి ఎన్నికలు శనివారం జరిగాయి. విద్య కమిటీ చైర్మన్‌గా కసిరెడ్డి అప్పలకొండ, వైస్ చైర్మన్ రామలక్ష్మి, మెంబర్స్, జే.అప్పలరాజు, ఎం.దుర్గాభవాని, ఎస్.కె.షహీద్ బీబీ, ఎన్.ఉమా, ఎండి.ఫరీద్ బీబీ, జి.సంధ్య, వి.నవిత, జే. దేవి, సిహెచ్.జోష్నిత, ఎస్ వేణు, ఎం.సునీత ఏ. గణేష్ ఎన్నికయ్యారు. కసిరెడ్డి అప్పలకొండ చైర్మన్‌గా ఎన్నికైన సందర్భంగా పలువురు ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా చైర్మన్ అప్పలకొండ మాట్లాడుతూ. తనను చైర్మన్ గా ఎన్నుకున్న విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. పాఠశాల అభివృద్ధికి మరింత కృషి చేస్తానని అన్నారు.

తోటాడలో : మునగపాక మండలం తోటాడ ఉన్నత పాఠశాల లో పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు శనివారం రసవత్తరంగా జరిగాయి. మూడో తరగతి నుంచి పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులు చైర్మన్ గా కరణం సంతోష్ ను ఎన్నుకున్నారు. మూడవ తరగతి నుంచి పదవ తరగతి వరకు 430 విద్యార్థులు చదువుతున్నారు. రెండు సంవత్సరాలు పదవీకాలం ఉంటుంది. ఏకపక్షంగా జనసేన పార్టీ అభ్యర్థిని ప్రకటించడంతో బిజెపి అలాగే టిడిపిలో కొంతమంది వ్యతిరేకించారు. దీంతో ఏకగ్రీవంగా ఎన్నిక కావలసిన పరిస్థితి నుంచి జనసేన, బిజెపి పార్టీల పోటీ వరకు వచ్చింది. బిజెపి తరఫున బిజెపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ సర్పంచ్ పొలమరశెట్టి నాగేశ్వరరావు ప్యానల్ అలాగే జనసేన పార్టీ తరఫున కారణం సంతోష్ ప్యానల్ మధ్య పోటీ నెలకొంది. ఇరువర్గాలు విస్తృతంగా ప్రచారాలు నిర్వహించారు. పెద్దగా ప్రాధాన్యత లేని ఈ పోటీలో స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఎంట్రీ ఇవ్వడం, ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం విశేషం. స్థానిక ఎమ్మెల్యే రంగంలోకి దిగి ముఖ్య కార్యకర్తలకు నేరుగా ఫోన్ చేసి ఎలాగైనా జనసేన అభ్యర్థి గెలవాలని అల్టిమేట్ జారీ చేశారు. దీంతో జనసేన పార్టీ శ్రేణులు ఓటుకు వెయ్యి రూపాయలు చొప్పున నగదు, మద్యం పంపిణీ చేసి ఎన్నికలలో గెలిచారని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. బిజెపి అభ్యర్థి విస్తృత ప్రచారం నిర్వహించినప్పటికీ నగదు పంపిణీ చేయకపోవడంతో ఓటమి చవిచూశారని స్థానికులు చెబుతున్నారు. ఈ ఎన్నికలలు ఇలా ఉంటే రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో కూటమి పరిస్థితి ఎలా ఉంటుందో అని కూటమి నేతలు ఆందోళన చెందుతున్నారు.

మునగపాకలో : మునగపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తల్లిదండ్రుల కమిటీ ఎన్నిక పార్టీలకు అతీతంగా ఎటువంటి రాజకీయ ప్రమేయం లేకుండా ఎంపిక జరిగింది.ప్రతీ తరగతి నుండి ముగ్గురు సభ్యులను పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని బాధ్యత కలిగినటువంటి తల్లిదండ్రులను డైరెక్టర్లుగా ఎంపిక చేసుకొని వీరిలో ఆడారి సూర్యచంద్రరావును చైర్మన్ గాను బొడ్డేడ గిరిజను వైస్ చైర్మన్ గాను కమిటీ సభ్యులు అందరూ కలిసి ఎన్నుకున్నారు .వీరిని గ్రామంలో ఉన్న పెద్దలు అందరూ కూడా అభినందించి మీ ద్వారా ఈ పాఠశాలలో చదువుతున్నటువంటి పిల్లలందరి భవిష్యత్తు ఉన్నతంగా తీసుకువెళ్లాలని బాధ్యతగా మెలగడం ద్వారా ప్రతి తల్లిదండ్రులు కూడా పాఠశాలకు కనీసం వారానికి ఒకసారి అయినా వచ్చి పరిశీలించే విధంగా మీరు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన పార్టీ అధ్యక్షులు టెక్కలి పరశురాము, గ్రామ సర్పంచ్ దిమ్మల అప్పారావు, మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆడారి గణపతి అచ్చియ్య నాయుడు, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు కోనపల్లి రామ మోహన్ రావు పెద్దలు పెంటకోట విజయ్, ఆడారి కాశిబాబు, దిమ్మల శివ విల్లూరి నూక నరసింహారావు, దాడి శివ, దాడి అప్పల నాయుడు, ఆడారి శ్రీకాంత్ , పెంటకోట శ్రీరామ్మూర్తి, రాజాన బుజ్జి పాల్గొన్నారు.

మాడుగుల : శనివారం వీరనారాయణ జిల్లా పరిషత్ హై స్కూల్‌లో హెచ్ఎం బాబి, పాఠశాల సిబ్బంది ఆధ్వర్యంలో స్కూల్ కమిటీ ఎన్నికలు జరిగాయి. ఈ పాఠశాల కమిటీ చైర్మన్‌గా కొణతాల బంగారునాయుడు తెలుగుదేశం పార్టీ, వైస్ చైర్మన్‌గా పిల్ల దేవి జనసేన పార్టీ మద్దతుతో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అలాగే 22 మంది సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికలో చైర్మన్, వైస్ చైర్మన్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు నాలుగు గ్రామాల విద్యార్థి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. పాఠశాల అభివృద్ధి కోసం, వివిధ

విషయాలపై ప్రతినెల సమావేశం పెట్టి చర్చించుకోవడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎల్లపు కొండప్పారావు, మాజీ సర్పంచ్ తూరుబిల్లి సత్యంబాబు, జనసేన పార్టీ నాయకులు దాసరి అచ్యుతరావు, మాజీ చైర్మన్ మహారాజు, సత్యప్రసాద్, పర్రె ముత్యాల నాయుడు, ఆర్లి కిరణ్, పాల సంఘం అధ్యక్షులు దాడి బలరామమూర్తి, కొణతాల పెంటయ్య, దాడి గణేష్, చింతలూరు తెలుగుదేశం పార్టీ నాయకులు పతివాడ వరహాలనాయుడు, జనసేన పార్టీ నాయకులు గుమ్మల నానాజీ, కాలింగ్ కాంతారావు, గుమ్మాల చిన్నారావు, గూటాల కన్నారావు, పాతాళ సత్తిబాబు, అగ్ర ప్రసాదు, ఏడువాకు గంగరాజు కోన ఈశ్వరమ్మ పాల్గొన్నారు.



మాడుగుల : మాడుగుల మండలం వీరనారాయణం గ్రామంలో ప్రధానోపాధ్యాయులు టీవీ.ఆనంద్, డి.రమాదేవి ఆధ్వర్యంలో స్కూల్ కమిటీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలో చైర్మన్‌గా ఆర్లి వెంకటలక్ష్మీ జనసేన మద్దతుదారులు, వైస్ చైర్మన్‌గా బిన్నులు రమణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వెంకటలక్ష్మి మాట్లాడుతూ స్కూల్ అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ పనిచేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో వీరనారాయణ సర్పంచ్ ఎల్లపు కొండప్పారావు, మాజీ సర్పంచ్ తూరిబిల్లి సత్యంబాబు, జనసేన పార్టీ నాయకులు దాసరి అచ్యుతరావు, గుమ్మాల చిన్నారావు, గూటాల కన్నారావు, పాత్ర సత్తిబాబు, తెలుగుదేశం నాయకులు దాడి బలరామమూర్తి, వరాలనాయుడు, రాము, కొలతలు బంగారు నాయుడు, పెంటయ్య మారాజు, ప్రసాద్, పర్రె ముత్యాల నాయుడు, అగ్రపు ప్రసాదు, సరగడం వెంకటేష్, డి.గణేష్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చోడవరం : చోడవరం ప్రభుత్వ పాఠశాలల్లో శనివారం జరిపిన పాఠశాల నిర్వహణ కమిటీ (ఎస్.ఎం.సి)

ఎన్నికలు ప్రశాంతంగా జరిగినట్లు విద్యాశాఖాధికారులు, హెచ్.ఎం.లు తెలిపారు. అధికారులు తెలిపిన వివరాలు ప్రకారం గాంధీగ్రామం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎస్.ఎంసి. అధ్యక్షుడిగా కారు శ్రీను, ఉపాధ్యక్షురాలుగా మద్దిల హేమలత, కె.కాలనీ ఎం.పి.పి.స్కూల్ ఛైర్మన్ గా నేమాల హరి, లక్ష్మీపురం ఎం.పి.పి.ఎస్. ఛైర్మన్ గా భూతనాధు వెంకట రమణ, జెడ్.పి.హెచ్.ఎస్. ఛైర్మన్ గా బొండ నరసింగరావు, లక్కవరం జెడ్.పి.హై స్కూల్ కి అధ్యక్షుడిగా తాచుపల్లి లక్ష్మీ, ఉపాధ్యక్షుడుగా బోధల శ్రీను, యూ.పి. స్కూల్ ఛైర్మన్ గా చిట్టిబోలు జగదీష్, వైస్ చైర్మన్ గా కొప్పు నూకరత్నం, దిగువ వీధి స్కూల్ ఛైర్మన్ గా నడిగట్ల ఆదిలక్ష్మి, వైస్ చైర్మన్ గా కక్కల రూప, ఎస్సీ కాలనీ స్కూల్ ఛైర్మన్ గా మామిడి సుదర్శన్, వైస్ చైర్మన్ గా రెమ్మడి రాణి, గవరవరం జెడ్.పి.హై స్కూల్ ఛైర్మన్ గా కొట్టాన సూర్యనారాయణ, వైస్ చైర్మన్ గా మిట్టపాటి సూర్యకుమారి, ఎం.పి.పి.ఎస్. గాంధీ గ్రామం ఛైర్మన్ గా తాడి ముత్యాలు, వైస్ చైర్మన్ గా పొట్నూరు కామలక్ష్మి,

బుచ్చయ్యపేట : బుచ్చయ్యపేట శివారి నేతవానిపాలెం గ్రామంలో టిడిపి నాయకులు వియ్యపు రామారావు బలపరిచిన అభ్యర్థి శనివారం జరిగిన స్కూల్ కమిటీ ఎన్నికల్లో బోడి మాధవి చైర్మన్ గా బాలి బోయిన పెంటారావు వైస్ చైర్మన్ గా ఎన్నుకోవడం జరిగింది అలాగే ఈ కార్యక్రమంలో బోడి రాము వార్డ్ నెంబరు బర్నకర నాయుడు వియ్యపు శ్రీనివాసరావు బిళ్ళకుర్తి రాము స్కూల్ ప్రధానోపాధ్యాయులు మండల విద్యాశాఖ అధికారి సమక్షంలో గెలిచిన అభ్యర్థికి ప్రమాణ స్వీకారం చేయించి నియామక పత్రాలు అందజేశారు.

బుచ్చయ్యపేట : చదువు నేర్పిన బడికి గాని, ఉపాధ్యాయుడికి గానీ ఏదో ఒకటి చేయాలని ప్రతీ విద్యార్థి కోరుకుంటారు, కానీ అలాంటి అవకాశం కొందరికే వస్తుంది. ప్రస్తుతం అలాంటి అవకాశాన్ని అనకాపల్లి జిల్లా బుచ్చయ్యపేట మండలం గొన్నవానిపాలెం గ్రామానికి చెందిన %పీఠాూ%స్కూల్ చైర్మన్‌గా ఏకగ్రీవంగా పినపోలుశ్రీను. ఎన్నుకున్నారు. గత కొంత కాలంగా క్రియాశీలక రాజకీయాల్లో పాల్గొంటున్న ఆయనకి ఈ అవకాశం లభించింది. ఈ సందర్భంగా చోడవరం శాసన సభ్యులు కేఎస్ఎన్ఎస్.రాజు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వంలో పినపోలు తాతారావు, జనసేన మండల ప్రెసిడెంట్ %ణూ% నాయుడు జనరల్ సెక్రెటరీ పినపోలు రాము కూటమియూత్ నాయకులు మరిసా తాలినాయుడు పినపోలు నాగేశ్వరరావు పినపోలు ప్రవీణ్ పినపోలు శంకర్రావు, అభినందనలు తెలిపారు. పినపోలు శ్రీను మాట్లాడుతూ తనకు విద్య నేర్పిన బడిని అభివృద్ధి చేసే అవకాశం లభించడం ఆనందంగా ఉందన్నారు. బడి అభివృద్ధి కోసం, విద్యార్థుల భవిష్యత్తు కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

రావికమతం : మండలంలో శుక్రవారం శనివారం జరిగిన స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలలో 65 పాఠశాలల ఎన్నికలు ప్రశాంతంగా పూర్తికాగా ఆరు పాఠశాలల ఎన్నికలు వాయిదా పడ్డాయిని ఎంఈఓ తలుపులు తెలిపారు. 51 ప్రాథమిక పాఠశాలలకు గాను 30 పాఠశాలకు కమిటీ ఎన్నికలు ఏకగ్రీవం కాగా 18 పాఠశాలలో ఎన్నికలు జరిగేయి అని చెప్పారు. వమ్మవరం, మరుపాక, కసిరెడ్డిపాలెం ప్రాథమిక పాఠశాల కమిటీ ఎన్నికలు వివిధ కారణాల వలన వాయిదా పడ్డాయి అని తెలిపారు. 9 ప్రాథమికోన్నత పాఠశాలకు గాను నాలుగు పాఠశాల ఎన్నికలు ఏకగ్రీవం కాగా మూడు పాఠశాలలో ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేయి అని చెప్పారు. గుడ్డిప, సాయి నగర్ యూపీ స్కూల్ ఎన్నికలు వాయిదా పడ్డాయని చెప్పారు. 11 హై స్కూల్స్ గాను ఐదు స్కూల్లో ఎన్నికలు ఏకగ్రీవం కాగా ఐదు పాఠశాలలకు ఎలక్షన్ ప్రశాంతంగా జరిగే యిని తెలిపారు. మరుపాక మోడల్ స్కూల్ ఎన్నిక వివిధ కారణాలవలన వాయిదా పడిందని ఎంఈఓ తలుపులు వివరించారు.

దోషులను కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర - కూర్మన్న పాలెం : డాక్టర్ మోమిత ను అత్యంత కిరాతకంగా హత్యచేసిన దోషులను శిక్షించాలని విశాఖ స్టీల్ జనరల్ హాస్పటల్ వైద్యులు నర్సింగ్ స్టాప్ ఈరోజు నిరసలు మరియు కొవ్వొత్తులతో ర్యాలీని నిర్వహించారు. ఈరోజు అఖిల భారత వైద్య సంఘం పిలుపు మేరకు ఆస్పత్రి సిబ్బంది విధులను సహిస్కరించి వైద్య సిబ్బందికి రక్షణ కల్పించాలని, ప్రభుత్వం కఠినమైన చట్టాలను తీసుకువచ్చి భవిష్యత్తులో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూడాలని, కోల్కత్తా లో డాక్టర్ మోమితనుఅత్యంత కిరాతకంగా సామూహిక అత్యాచారం చేసి హత్యచేసిన దోషులను శిక్షించి భవిష్యత్తులో అటువంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా వైద్యసిబ్బంది నర్సింగ్ మరియు పారామెడికల్ సిబ్బందికి బరోసా కల్పించాలని ఈ రోజు ఉదయం విఎస్జిహెచ్ ఆవరణంలో విభాగాదిపతి డాక్టర్ ఏపిఆధ్వర్యంలో నిరసన తెలిపిన వైద్య బృందం సాయంత్రం ఆస్పత్రి నుండి సెక్టారు 6 వరకూ కొవ్వొత్తులతో ర్యాలీగా వెళ్లి కొవ్వొత్తులు వెలిగించి డాక్టర్ మోమితకు నివాలులు అర్పించి న్యాయం కావాలని నినదించారు.ఈ కార్యక్రమంలో హెచ్ఓడి ఏపి నవీన్ కుమార్,డాక్టర్ గౌతమ్, డాక్టర్ శాంతి ప్రియ, డాక్టర్లు గిరిధర్, రామసత్యం, సుజాత, శ్రీకాంత్,పూర్ణిమ తిరు, నాగరాజు, అరుణ్ కుమార్, దాసరి శ్రీను,మాధవి లతో పాటుగా నర్సులు పద్మశ్రీ సుందరమణి, సౌజన్య, పద్మ ,మోహన్ కుమార్, రంగారావు, ఇంతియాజ్ లతో పాటుగా డాక్టర్లు నర్సులు పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

విశాఖ ఉక్కు పరిరక్షణ కొరకు కృషి చేయాలి

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం : రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రధానమంత్రి తో మాట్లాడి విశాఖ ఉక్కు పరిరక్షణ కొరకు కృషి చేయాలి. సాధారణ ఉత్పత్తి దిశగా నడిపినందుకు కేంద్ర మంత్రిత్వ శాఖ అధికారులపై ఒత్తిడి తెచ్చి సెయిల్ ఎన్. ఎం.డి.సి నుండి రా మెటీరియల్ ఇప్పించాలి, కేంద్ర ప్రభుత్వం విధించిన ఆంక్షలు వెనక్కి

తీసుకోవాలని 22వ తేదీన అడ్మిన్ బిల్డింగ్ వద్ద జరుగు మహాధర్నాను ఉక్కు ఉద్యోగులు కాంట్రాక్ట్ కార్మికులు నగర ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలి. 1283 వ రోజు రిలే దీక్షలు లో పాల్గొన్న ఇంటుక్ యూనియన్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. వారినీ ఉద్దేశించి మాట్లాడిన పోరాట కమిటీ సభ్యులు డి, ఆదినారాయణ, రామచంద్రరావు. వరసాల శ్రీనివాసరావు, డి, శ్రీనివాస్, డివి రమణమూర్తి, ఈ దీక్ష శిబిరంలో కొమ్ము ప్రసాద్ గోపాలరాజు సుబ్బారావు శ్రీనివాసరావు నర్సింగరావు మధు. రమేష్ తదితరులు పాల్గొన్నారు.